లక్ష దిశగా..
బంగారం

రూ.96,450 పలికిన తులం ధర
ఒక్కరోజే 6,250 ఎగిసిన వైనం
దేశీయ మార్కెట్‌లో ఆల్‌టైమ్ హై



› 8


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 12.4.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 307 ‖ వెల (Price) రూ.6.50



హనుమత్ విజయోత్సవం

శనివారం, సూర్యోదయం: 6-02, సూర్యాస్తమయం: 6-31. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: పౌర్ణమి తెల్లవారుజామున 5-52 వరకు. నక్షత్రం: హస్త సాయంత్రం 6-07 వరకు. వర్జ్యం: రాత్రి 3-07 నుంచి తెల్లవారుజామున 4-55 వరకు. రాహుకాలం: ఉదయం 9-10 నుంచి ఉదయం 10-43 వరకు. దుర్మహూర్తం: ఉదయం 6-03 నుంచి ఉదయం 6-53 వరకు. అమృతకాలం: పగలు 11-23 నుంచి పగలు 1-11 వరకు.



భూ కుంభకోణంపై ఆధారాలను మీడియాకు చూపుతున్న కేటీఆర్

• పూలే స్మరణలో..



తెలంగాణభవన్‌లో శుక్రవారం పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చిత్రంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

# ₹10 వేల కోట్ల భారీ కుంభకోణం

## కంచ గచ్చిబౌలి భూముల్లో దేశంలోనే అతిపెద్ద ఆర్థిక మోసం

## తెరలేపిన రేవంత్ సర్కార్.. సహకరించిన బీజేపీ ఎంపీ!

*బీకాన్ సంస్థతో టీజీఐఐసీ ఒప్పందం చేసుకునేనాటికి 400 ఎకరాల భూమి నిషిద్ధ జాబితాలోనే ఉన్నది. మరి తనకు చెందని, తన పేరిట ఎలాంటి హక్కు పత్రాలూ లేని భూమిని టీజీఐఐసీ ఎలా తాకట్టు పెట్టింది? ల్యాండ్ రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ కాకుండానే ఆ భూమి తనదే అన్నట్టుగా రూ.10 వేల కోట్ల రుణం ఎలా తీసుకున్నది?*

*'హక్కులు లేకుండానే టీజీఐఐసీ గచ్చిబౌలిలోని 400 ఎకరాలను ఎలా కుదువ బెట్టింది? సామాన్యులకు రుణాలిచ్చేందుకు డాక్యుమెంట్లను క్షుణ్ణంగా పరిశీలించి, ఫీల్డ్ వెరిఫికేషన్ చేసే బ్యాంకు అధికారులు..సేల్‌డీడ్‌లేని భూమికి ఆర్‌బీఐ నిబంధనలను కాలరాసి రూ.10 వేల కోట్ల రుణం ఎలా మంజూరు చేశారు? ఇందులోని అంతర్యమేంటి?*

*-కేటీఆర్*


- తనవి కాని 400 ఎకరాలను తనఖా పెట్టి
- యాజమాన్య హక్కుల్లేకుండానే రూ.10 వే
- ఇప్పించినందుకు దళారీ సంస్థకు రూ.169
- నిబంధనలన్నీ ఉల్లంఘించి కాంగ్రెస్ సర్కారు భూతంత్రం
- అటవీ భూములను అమ్మడం చెల్లదని తెలిసీ అడ్డదారిలో..
- భూమి విలువను నిర్ధారించడంలోనే అసలు మతలబు
- చక్రం తిప్పిన బీజేపీ ఎంపీకి అనుచిత లబ్ధికి ఏర్పాట్లు!
- హెచ్‌సీయూలాగే హెచ్‌ఎండీఏ భూములపైనా అదే స్కెచ్
- సెబీ, ఆర్‌బీఐ, సీవీసీ, సీబీఐ, ఐఎఫ్‌సీఐకి ఆధారాలిస్తాం
- కేంద్రం వెంటనే భూ కుంభకోణంపై దర్యాప్తు జరిపించాలి
- స్పందించకపోతే రేవంత్‌తో బీజేపీ కుమ్మక్కు అయినట్టే!
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

## ఆధారాలతో బయటపెట్టిన కేటీఆర్

*అటవీ, పర్యావరణ, ఫారెస్ట్ చట్టాలు, ఆర్బీఐ నిబంధనలను తుంగలో తొక్కి, భూముల తాకట్టు పేరిట రూ.10 వేల కోట్ల దోపిడీకి కాంగ్రెస్ ప్రభుత్వం పథకం రచించింది. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల్లో భూ కుంభకోణానికి సీఎం రేవంత్ రెడ్డే పాత్రధారి, సూత్రధారి! ఓ బీజేపీ ఎంపీ సహకారంతో ఆయన నేరపూరిత కుట్రకు పాల్పడ్డారు. దీనిపై రిజర్వ్‌బ్యాంక్, సెబీ, విజిలెన్స్ కమిషన్, సీబీఐ, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్‌కు ఫిర్యాదు చేస్తాం. కేంద్రం తక్షణమే విచారణ జరపాలి.*

*-బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్*

హైదరాబాద్, ఏప్రిల్ 11 (నమస్తేతెలంగాణ): కంచ గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ భూముల వ్యవహారం వెనుక అతిపెద్ద ఆర్థికమోసం దాగి ఉన్నదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. రూ.10వేల కోట్ల కుంభకోణం జరిగిందని ఆయన ఆధారాలతో బయటపెట్టారు. ఒక బీజేపీ ఎంపీ స్వయంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించి, ఈ కుంభకోణానికి బాటలు పరిచారని కేటీఆర్ ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పుతోపాటు, వివిధ చట్టాలను, ఆర్బీఐ మార్గదర్శకాలను, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్టు తెలిసీ రేవంత్ ప్రభుత్వం ఈ కుంభకోణానికి పాల్పడిందని ఆరోపించారు. దీనిపై కేంద్రం, రిజర్వ్‌బ్యాంక్, సెబీ, విజిలెన్స్ కమిషన్, సీబీఐ, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. జరిగిన ఆర్థిక నేరానికి › 2వ పేజీలో



**దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తామని వెల్లడి**



› 9

రాష్ట్ర లోకాయుక్తగా జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి

- హెచ్‌ఆర్సీ చైర్మన్‌గా జస్టిస్ షమీమ్ అక్తర్ నియామకం
- రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- ఇద్దరూ నల్లగొండ జిల్లావాసులే

**టెట్ నోటిఫికేషన్ విడుదల**

ఈ నెల15 నుంచి 30 వరకు దరఖాస్తుల స్వీకరణ › 8

జూన్ 15 నుంచి పరీక్షలు



జాబ్‌మేళాలో తొక్కిసలాట › 11

- ముగ్గురు యువతులకు గాయాలు
- వరంగల్ జిల్లా కేంద్రంలో ఘటన
- ఏర్పాట్లలో అధికారులు విఫలం
- ఎండకు నిరుద్యోగులు విలవిల

**ఇప్పటికే రాలిన మట్టిపూలు 470**

ఎండిన పొలం చూసి బలవన్మరణం

- అప్పుల బెంగతో రైతు ఆత్మహత్య
- కామారెడ్డి జిల్లాలో విషాదం › 3


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate ₹ 58

Ex Farm Live Bird kg 110 | Dressed with Skin kg 191

Retail Live Bird kg 132 | Skin Less kg 218

Conditions Apply.

Issued in the interest of consumers


# సూచీ.. నేలకు చూచి!

## 50 అంశాల్లో అట్టడుగున భారత్.. బీజేపీ పాలనలో దుర్భరస్థితి లోకి దేశం



- ఆర్థిక, సామాజిక, ఆరోగ్య, ఆహార భద్రత, పారిశ్రామిక రంగాల్లో దేశం అధోగతి
- ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత, ఉత్పాదకత, పౌర స్వేచ్ఛ సూచీల్లో అధఃపాతాళానికి..
- కుండబద్దలు కొట్టిన చాట్‌బాట్ 'గ్రోక్'





*బీజేపీ పాలనలో దేశం అధోగతి పాలైంది. 50 సూచీల్లో భారత్ అట్టడుగున నిలిచింది. తమ పాలనలో దేశం దేదీప్యమానంగా వెలుగుతున్నట్టు బీజేపీ చేసుకుంటున్న ప్రచారం బూటకమని ఏఐ చాట్‌బాట్ గ్రోక్ కుండబద్దలు కొట్టి మరీ రుజువు చేసింది.*

*దేశ ప్రగతికి కీలకమైన ఆర్థిక, సామాజిక, విద్య, వైద్య, పారిశ్రామిక రంగాలతోపాటు భద్రత, లింగ సమానత్వం, పౌర స్వేచ్ఛ, నిరుద్యోగిత, ప్రజాస్వామ్యం, ద్రవ్యోల్బణం తదితర సూచీల్లో భారత్ అట్టడుగున నిలిచింది.*


› 10

*ఆనందమయ దేశాలలో 118వ ర్యాంకుకు పతనమైంది. ఆకలి సూచీలో సూడాన్, రువాండా, కాంగో వంటి అతి పేద దేశాలకంటే అట్టడుగు స్థానంలో భారత్ నిలిచింది. పత్రికా స్వేచ్ఛలో భారత్ ర్యాంకు 140 నుంచి 159కి పడిపోయింది. ప్రజాస్వామ్య సూచీలో 2014లో భారత్ 27వ స్థానంలో ఉండగా ఇప్పుడు 47వ ర్యాంకుకు దిగజారింది. హెల్త్ అండ్ సర్వైవల్ ఇండెక్స్‌లో 2014లో 114వ స్థానంలో ఉండగా, ప్రస్తుతం 142వ ర్యాంకుకు పడిపోయింది. పింఛన్ సూచీలోనూ అట్టడుగున నిలిచింది.*

# విద్యుత్తు డైరెక్టర్ల ఎంపికలో గోల్‌మాల్!

## అనర్హులను ఇంటర్వ్యూలకు పిలిచిన వైనం

**భారీ మొత్తం చేతులు మారినట్టు ఆరోపణలు.. నిబంధనలపై కోర్టుకెళ్తాం: ఇంజినీర్లు**



హైదరాబాద్, ఏప్రిల్ 11 (నమస్తే తెలంగాణ): ఒకరికి అర్హతలే లేవు.. మరొకరికి మూడింటిలో రెండు అర్హతలు లేనేలేవు.. ఓ సంస్థకు వచ్చిన 55 దరఖాస్తుల్లో ఏడుగురు అనర్హులు ఉన్నారు.. ఇలా విద్యుత్తు సంస్థల డైరెక్టర్ల ఎంపిక కోసం అర్హతలు లేకున్నా ఇంటర్వ్యూలకు పిలిచారు. దీన్నిబట్టి భారీగా అక్రమాలు చోటుచేసుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అర్హులను పక్కనబెట్టి అనర్హులకు డైరెక్టర్ పోస్టులు కట్టబెట్టబోతున్నట్టు పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. ఈ వ్యవహారంలో భారీగా నగదు చేతులు మారిందని, కొందరు రూ.కోట్లు సమర్పించుకున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ట్రాన్స్‌కో, జెన్‌కో, దక్షిణ, ఉత్తర డిస్కంల పరిధిలో డైరెక్టర్ల నియామకానికి 2024 జనవరిలో దరఖాస్తులను › 3వ పేజీలో

## ఉద్యోగ సంఘాలతో చర్చలు వాయిదా!

'నమస్తే' కథనంతో ప్రభుత్వం పునరాలోచన

జేఏసీ డిమాండ్లపై శాఖల వారీగా వివరాల సేకరణ › 11

ఆ తర్వాతే సమావేశం ఏర్పాటుచేసే యోచనలో సర్కార్

• 'మద్దతు' మంట!



ఆరుగాలం శ్రమించి పండించిన పంటను ప్రభుత్వం మద్దతు ధరకు కొనకపోవడంతో ఓ రైతు కన్నెర్రజేశాడు. సూర్యాపేట జిల్లా మునగాల మండలం రేపాలకు చెందిన బత్తుల లింగరాజు ఐదెకరాలు కౌలుకు తీసుకొని పండించిన 70 బస్తాల ధాన్యాన్ని సూర్యాపేట మార్కెట్‌కు తీసుకువచ్చాడు. తక్కువ ధర పలకడం.. పెట్టుబడి కూడా రాకపోవడంతో కలత చెంది ధాన్యానికి నిప్పుపెట్టాడు. రెండ్రోజులుగా అన్నం తినకుండా వడ్లరాశి వద్దే పడుకున్నానని, ఇంతాచేసి మద్దతు ధర దక్కకపోతే బతుకుడెట్ల? అరని ఆయన ప్రశ్నించాడు.



రజతోత్సవ సభ ఏర్పాట్లకు

# సమయం ఇవ్వరా?

## రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ప్రశ్న

## వినయ్‌భాస్కర్ పిటిషన్‌పై విచారణ

## 17కు కేసును వాయిదా వేసిన బెంచ్





హైదరాబాద్, ఏప్రిల్ 11 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభకు అనుమతినిచ్చే విషయమై తీసుకునే నిర్ణయాన్ని వెల్లడించాలని పేర్కొంటూ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీసులకు నోటీసులు జారీచేసింది. బీఆర్‌ఎస్ శ్రేణులు పార్టీ సభకు ఏర్పాట్లు చేసుకోవడానికి తగిన సమయం కావాలి కదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. తదుపరి విచారణను ఈ నెల 17కు వాయిదా వేసింది. బీఆర్‌ఎస్ రజతోత్సవాలను పురస్కరించుకొని హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ, వేడుకలను నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడాన్ని సవాల్ చేస్తూ ఆ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎల్కతుర్తి గ్రామంలో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ మహాసభకు అనుమతి కోరుతూ మార్చి 28, ఈ నెల 4న ఇచ్చిన వినతి పత్రాలపై వరంగల్ కమిషనర్ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. దాస్యం వినయ్‌భాస్కర్ పిటిషన్‌పై జస్టిస్ టీ వినోద్‌కుమార్ శుక్రవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తూ, ఎల్కతుర్తిలోని 1,300 ఎకరాల్లో సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని, భూమి యజమానుల నుంచి అంగీకార పత్రాలను కూడా బీఆర్‌ఎస్ తీసుకున్నదని చెప్పారు. ఈ నెల 27న ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సభ, వేడుకలు జరుగనున్నాయని తెలిపారు. బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తోపాటు › 6వ పేజీలో

## ఇక లిక్కర్ టెట్రా ప్యాక్!

- ఆదాయం పెంచుకొనేందుకు కాంగ్రెస్ సర్కారు కొత్త ఎత్తుగడ
- కర్ణాటక తరహాలో 60, 90, 180 ఎంఎల్ ప్యాకెట్లలో అమ్మకం
- ప్రభుత్వానికి చేరిన ఫైల్.. అనుమతి లాంఛనమే › 8